nirdhesham.com daily digital

# నిర్దేశం

మన దిశా నిర్దేశం

చీఫ్ ఎడిటర్ : యాటకర్ల మల్లేష్ | హైదరాబాద్ | మంగళవారం | 03-06-2025

## విప్లవ జ్వాల

ఎపిసోడ్ - 6



యాటకర్ల మల్లేష్
చీఫ్ ఎడిటర్, నిర్దేశం

"విప్లవం అంటే విందు భోజనం కాదు. తుపాకీ తూటాలకు ఎదురొడ్డి, ప్రాణాలను గడ్డిపోచలా భావించి, నక్సలైట్లు పోరాటం చేస్తారు. పోలీసులకు పట్టుబడినా, ఎన్ని చిత్రహింసలు పెట్టినా, ప్రాణం పోయినా, పార్టీ రహస్యాలను ఎప్పటికీ బయటపెట్టరు. అంతేకాదు, పోలీసు నిర్బంధంలో భోజనం చేయడం కష్టం, స్నానం చేయడం అసాధ్యం. ఇదంతా పేదలను దోపిడీ చేయని నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం వారి సాయుధ పోరాటం"

6 లో

# వాళ్లిద్దరి టార్గెట్ సొంత అన్నలే..

## ఆంధ్రంలో షర్మిల.. తెలంగాణలో కవిత





షర్మిల జగన్‌పై "అన్నాయ్, నీవు నన్ను సైడ్‌లైన్ చేశావ్!" అంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కుమార్తె షర్మిల రెడ్డి, అన్న జగన్ మోహన్ రెడ్డిపై రాజకీయ రాకెట్ లాంచర్‌తో దాడి చేస్తోంది! 2019లో జగన్ కోసం 16 నెలల పాదయాత్ర చేసి, ఎండలో నలిగి, వైఎస్ఆర్‌సీపీకి దిక్సూచిగా నిలిచిన షర్మిల, అధికారంలోకి వచ్చాక "చెల్లీ, నీవు రిటైర్ అవ్వు" అన్నట్లు సైడ్‌లైన్ అయ్యింది. ఒక్క ఎమ్మెల్సీ పదవి కూడా ఇవ్వకపోవడంతో, "అన్నాయ్, నీవు బీజేపీ ఏజెంట్!" అంటూ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల కౌంటర్ ఇస్తోంది. సోషల్ మీడియాలో జనం జోక్ వేస్తున్నారు: "షర్మిల పాదయాత్రలో జగన్ కోసం కాలిబొటనవేరు తడిసిపోయింది, కానీ జగన్ ఆమెకు ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదు!" - వయ్యామ్మెస్ ఉదయశ్రీ

### షర్మిలనా.. కవితనా.. ఎవరు స్ట్రాంగ్?

- ఆ ఇద్దరిది ఒకే బాట, ఒకే ఫైట్!
- రాజకీయ రగడలో ఫన్ టైమ్!
- షర్మిల, కవిత భవిష్యత్తు ఏంటి?
- రాజకీయ సినిమాలో సిబ్లింగ్ డ్రామా!

### తెలుగు రాజకీయ సినిమాలో సిబ్లింగ్ డ్రామా!

తెలుగు రాష్ట్రాల రాజకీయ రంగస్థలంలో షర్మిల, కవిత అన్నలపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. షర్మిల "జగన్‌ను ఓడిస్తా!" అని కాంగ్రెస్‌తో ఫైట్ చేస్తుంటే, కవిత "కేటీఆర్, నీ ట్విట్టర్ రాజ్యం చూస్తా!" అని గులాబీ పార్టీలో గుండెల్లో గునపం గుచ్చుతోంది. ఈ రాజకీయ సినిమాకు ఇంకా ట్విస్ట్‌లు బాకీ ఉన్నాయి, బాస్! షర్మిల, కవిత ఎవరు గెలుస్తారో, లేక అన్నలే టాప్‌లో ఉంటారోజనం పాప్‌కార్న్ తినుకుంటూ చూస్తున్నారు!

### "అన్న, నీవు పార్టీని ట్విట్టర్‌లోనే నడిపావ్!" కేటీఆర్‌పై కవిత ఫైర్

తెలంగాణలో కల్వకుంట్ల కవిత, అన్న కేటీఆర్‌పై రాజకీయ గులాబీ గుండెల్లో గునపంతో గుచ్చుతోంది! లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి వచ్చిన కవిత, "నా అధినేత కేసీఆర్ మాత్రమే, మరెవరూ కాదు!" అంటూ కేటీఆర్‌కు చురకలు వేసింది. తెలంగాణ జాగృతి జెండాలతో సొంత రాజకీయ షో స్టార్ట్ చేసిన కవిత, "బీఆర్ఎస్‌ను బీజేపీలో కలపాలని కొందరు కుట్ర చేశారు!" అని ఆరోపించింది, కానీ కేటీఆర్ పేరు డైరెక్ట్‌గా చెప్పలేదు. సోషల్ మీడియాలో జోక్: "కవిత అన్నది కేసీఆర్‌ను 'దేవుడు' అని, కేటీఆర్‌ను 'దెయ్యం' అన్నట్లు!"

### రాజకీయ ట్విస్ట్: షర్మిల, కవిత భవిష్యత్తు ఏంటి?

షర్మిల ఇప్పటికే కాంగ్రెస్‌లో స్థానం సంపాదించి, జగన్‌పైనా, కూటమి ప్రభుత్వంపైనా ఫైర్ అవుతోంది. కానీ కవిత రాజకీయ భవిష్యత్తు ఇంకా సస్పెన్స్‌లో ఉంది. "సొంత పార్టీ పెడతాన" అని ఊహాగానాలు వచ్చినా, "నా బాస్ కేసీఆర్ మాత్రమే!" అని కవిత క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో ఒక జోక్: "షర్మిల కాంగ్రెస్‌లో జాతీయ నాయకురాలిగా ఎదుగుతోంది, కవిత తెలంగాణ జాగృతితో స్థానిక స్టార్‌గా మిగిలిపోతుందా?"

### సోషల్ మీడియా జోక్స్: రాజకీయ రగడలో ఫన్ టైమ్!

సోషల్ మీడియాలో ఈ అన్న-చెల్లెళ్ల ఫైట్‌పై జోక్స్ వైరల్ అవుతున్నాయి "షర్మిల జగన్‌ను 'మోడానీ ఏజెంట్' అంటోంది, కవిత కేటీఆర్‌ను 'ట్విట్టర్ సీఈవో' అన్నట్లు!"

"షర్మిల పాదయాత్ర చేసి జగన్‌కు సీఎం పదవి తెచ్చింది, కానీ జగన్ ఆమెకు 'థాంక్స్' కూడా చెప్పలేదు! కవిత అయితే ఎమ్మెల్సీ సీటు దక్కించుకుంది, కానీ కేటీఆర్‌తో ఫైట్ మొదలెట్టింది!"

"షర్మిల, కవిత ఇద్దరూ అన్నలతో ఫైట్ చేస్తున్నారు, కానీ జనం మాత్రం 'అన్నాయ్‌లకే ఓటేస్తాం!' అంటున్నారు!"

### షర్మిలా.. కవితా.. ఎవరు స్ట్రాంగ్..?

షర్మిల, కవిత – ఇద్దరూ ముఖ్యమంత్రుల కూతుళ్లు, ఇద్దరూ అన్నల కోసం రాజకీయ రణరంగంలో దూకి, ఎండలో నలిగినవారే. షర్మిల 16 నెలల పాదయాత్రతో జగన్‌కు విజయం అందించగా, కవిత తెలంగాణ ఉద్యమంలో సాంస్కృతిక కార్యక్రమాలతో జనంలో జోష్ నింపింది. కానీ, అధికారం వచ్చాక ఇద్దరూ "అన్నాయ్, నీవు నన్ను మరిచావ్!" అన్న ఫీలింగ్‌లో ఉన్నారు. షర్మిలకు జగన్ ఒక్క పదవి ఇవ్వకపోగా, తల్లి విజయమ్మ కూడా ఆమె వైపే మొగ్గింది. కానీ కవితకు కేసీఆర్ ఎంపీ, ఎమ్మెల్సీ పదవులు ఇచ్చి గౌరవించాడు, అయినా ఆమె "అన్న కేటీఆర్ పార్టీని ట్విట్టర్‌లో రన్ చేస్తున్నాడు!" అని ఫైర్ అవుతోంది.

### షర్మిల-కవిత పోలికలు: ఒకే బాట, ఒకే ఫైట్!

**సిమిలారిటీస్:** ఇద్దరూ అన్నల కోసం రాజకీయంలో కష్టపడ్డారు, ఇద్దరి భర్తలు (ఇద్దరూ అనిల్‌లే!) సైలెంట్‌గా ఉంటారు, ఇద్దరూ ఢిల్లీ స్థాయిలో ఇమేజ్ సంపాదించారు. షర్మిల జగన్‌పై ఓపెన్‌గా ఫైర్ అవుతుంటే, కవిత కేటీఆర్‌పై పరోక్షంగా పంచ్‌లు వేస్తోంది.

**డిఫరెన్సెస్:** షర్మిల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జాతీయ పార్టీలో స్థానం సంపాదించగా, కవిత తెలంగాణ జాగృతితో సొంత రాగం అందుకుంది, కానీ కొత్త పార్టీ పెట్టనని క్లారిటీ ఇచ్చింది. షర్మిలకు తల్లి విజయమ్మ సపోర్ట్ ఉంది, కానీ కవిత తల్లి స్టాండ్ ఇంకా మిస్టరీ!

## రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

- హాజరైన ప్రపంచ సుందరి సుచాత



నిర్దేశం, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఎట్‌హోమ్‌లో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నిర్మాత దిల్‌రాజు దంపతులు హాజరయ్యారు. వీరితోపాటు తాజాగా మిస్‌వరల్డ్‌గా ఎంపికైన థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత, మొదటి రన్నరప్ హాసెట్ డెరెజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మయా కైరాడా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరేలి జోచిమ్(మార్టినిక్) కూడా గవర్నర్ తేనీటి విందులో పాల్గొన్నారు. రాజ్‌భవన్‌ను సందర్శించి.. గవర్నర్‌ను కలిశారు. మిస్ వరల్డ్ కిరీటం గెలిచిన సుచాతను గవర్నర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచ సుందరీమణులతో గవర్నర్ ముచ్చటించారు.. తెలంగాణ ప్రాంతాలు వికసిత్ భారత్‌ను సూచిస్తాయి. మీరు వెళ్లాక తెలంగాణ గురించి చెప్పడానికి చాలా విషయాలుంటాయని అన్నారు. తెలంగాణ ఆతిథ్యంపై మిస్‌వరల్డ్ సుచాత స్పందిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బాగున్నాయన్నారు. తెలంగాణ ఎప్పటికీ తన మనసులో నిలిచిపోతుందని చెప్పారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



- గన్పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్ నివాళి
- ముఖ్య అతిథిగా జపాన్ కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ
- రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర అవతరణ సంబరాలు

నిర్దేశం, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అవతరణ దినోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్‌పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలెంట్రీ, 11 మందికి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్‌కు కాళోజీ పురస్కారం అందించారు.







# 5న సిట్ ముందుకు ప్రభాకర్ రావు

- బీఆర్ఎస్ నేతల రహస్యాలు బయటపడేనా?



నిర్దేశం, హైదరాబాద్:

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడైన మాజీ ఎస్ఐబీ చీఫ్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి టి. ప్రభాకర్ రావు అమెరికా నుంచి భారత్‌కు తిరిగి రానున్నారు. ఈ నెల 5న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ముందు హాజరుకానున్నట్లు ఆయన తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టుకు తెలిపారు. ప్రభాకర్ రావు రాక, విచారణలో సహకారంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆదేశాలిచ్చిన రాజకీయ నాయకుల రహస్యాలు బహిర్గతమయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

2024 మార్చిలో పంజాగుట్టా పోలీసులు నమోదు చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడిగా ఉన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, హైకోర్టు జడ్జిల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఆయన తన సన్నిహితులైన అధికారులతో కలిసి సర్వేలెన్స్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు సిట్ ఆరోపిస్తోంది. సుప్రీం కోర్టు గత వారం ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి తాత్కాలిక రక్షణ కల్పిస్తూ, ఆయన పాస్‌పోర్టును తిరిగి అందజేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని - మిగతా 2 లో..

## జర్నలిస్టులకు రెండు రోజులు శిక్షణా తరగతులు..




**నిర్దేశం. మేడ్చల్ :** తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా జర్నలిస్టులకు ఈనెల 9, 10వ తేదీల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు.

నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయం ఆడిటోరియంలో నిర్వహించే శిక్షణా తరగతులకు హాజరుకావడానికి ఆసక్తి గల వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 6వ తేదీలోపు నమోదు చేసుకోవాలన్నారు.

## నార్వే చెస్ ఛాంపియన్‌లో గుకేశ్ ఘనవిజయం

- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ, చంద్రబాబు

**నిర్దేశం, న్యూఢిల్లీ:** నార్వే చెస్ ఛాంపియన్ షిప్ 2025లో ఘన విజయం సాధించిన తెలుగు తేజం గుకేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు గుకేష్‌కు అఇనందనలు చెప్పారు. గుకేష్ అసాధారణ, అత్యుత్తమ విజయం సాధించినందుకు అభినందనలు.. అని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభినందించారు. నార్వే చెస్ చాంపియన్ షిప్ 2025 పోటీ- 6వ రౌండ్‌లో వరల్డ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై గుకేష్ విజయం అతని ప్రతిభ, అంకితభావాన్ని తెలియచెబుతుందని మోదీ అన్నారు. గుకేష్‌కు ఇలాంటి మరిన్ని అద్భుత విజయాలు సిద్ధించాలని కోరుకుంటు-న్నానని మోదీ ఆకాంక్షించారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా గుకేష్‌కు శుభాకాంక్షలు చెప్పారు. ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై చారిత్రాత్మక విజయం సాధించిన గుకేష్‌కు హృదయపూర్వక అభినందనలు. ఈ అద్భుతమైన విజయం అతని ప్రతిభ, ప్రశాంతతను తెలియచేస్తుందని చంద్రబాబు అన్నారు. భారత చెస్ క్రీడారంగంలో గోకేష్ విజయం స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్‌లోని మన ప్రతిభావంతులైన ఆటగాళ్లకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటు-ందని చెప్పారు. వాళ్లు ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించే దిశగా ప్రోత్సహిస్తూనే ఉంటామని చంద్రబాబు అన్నారు.

## అక్రమ భూ బదిలీలు చేస్తే అధికారులకు శిక్ష




**నిర్దేశం, హైదరాబాద్ :** రైతుల భూమిని వారికి తెలియకుండా ఇతరుల పేరిట బదిలీ చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్వో), మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్, తహసీల్దార్‌లు అక్రమంగా భూములను ఆన్‌లైన్‌లో 1బి, ఆడంగల్, పట్టాదారు పాస్‌బుక్‌ల ద్వారా ఇతరులకు మంజూరు చేస్తే, సెక్షన్ 197 సీఆర్‌పీసీ కింద నేరస్తులుగా పరిగణించబడతారు.

ఇటువంటి తప్పిదాలు జరిగితే, రైతులు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ లేదా జాయింట్ కలెక్టర్ వద్ద అప్పీల్ చేయాల్సిన అవసరం లేదు. సంబంధిత తహసీల్దార్‌కు భూమి పత్రాల జిరాక్స్‌తో సహా అర్జీ సమర్పిస్తే సరిపోతుంది. అధికారులు చర్యలు తీసుకోకపోతే, సుప్రీం కోర్టు క్రిమినల్ అప్పీల్ నెం. 1837/2019 తీర్పు ప్రకారం శిక్షార్హులవుతారు.

ఈ తీర్పు ప్రతి ప్రభుత్వ అధికారికి వర్తిస్తుందని, అక్రమ భూ బదిలీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చని న్యాయ నిపుణులు స్పష్టం చేశారు. "మీ భూమి ఇతరుల పేరిట మారినా టెన్షన్ పడొద్దు, చట్టం మీ వెనుక ఉంది!" అంటూ రైతులకు ధైర్యం చెబుతూ, ఈ సమాచారాన్ని 25 వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా 1,85,000 మందికి చేరవేయాలని కోరుతున్నారు.

రైతులు తమ భూమి పత్రాలను జాగ్రత్తగా భద్రపరచుకోవాలి, అక్రమ బదిలీలు గమనిస్తే వెంటనే తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయాలి.

## గో సంరక్షకులపై దాడులు దారుణం

- పోలీసులు దాడులు చేసిన వారికే వత్తాసు తగదు
- దాడికి గురైన రాజారంను పరామర్శించిన ఎంపీ రఘునందన్

**నిర్దేశం, సిద్దిపేట:** హిందువుల మనోభావాలను గౌరవించాల్సిన ముస్లింలు గోవధ చేస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలో ఓ వర్గం చేతిలో గాయపడి చికిత్స పొందుతున్న బజరంగ్‌దళ్ నాయకులు రాజారాంను ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బక్రీద్ పండుగ వచ్చినప్పుడు దాడులు, గోవధ చేయడం ఆనవాయితీగా మారిందని చెప్పారు. ఈ దేశంలో మెజార్టీ ప్రజలు గౌరవిస్తున్న గోమాత విషయంలో వారు మానవత్వంతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎంతసేపు మర్యాదగా ఉన్నప్పటికీ కావాలని కొంతమంది వ్యక్తులు కవ్వింపు చర్యలకు పాల్పడటం సరికాదని చెప్పుకొచ్చారు. గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి సంఘటన జరిగిందని గుర్తుచేశారు. చట్టం ప్రకారం పోలీసులు వారి పని చేయాలని, ఒక వర్గానికి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు సరిగా విధులు నిర్వహించక పోవడంతోనే హిందూ సంఘాల నాయకులు గోవులను రక్షిస్తున్నారని తెలిపారు.

# తెలంగాణ ఆకాంక్షల మేరకు పాలన

**ఖమ్మం అవతరణోత్సవాల్లో భట్టి**



**నిర్దేశం, ఖమ్మం:**

తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు అనగుణంగా కార్యక్రమాలను తీసుకుని వెళుతున్నామని చెప్పారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాలచూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భవించి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం. కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గం బోనకల్ మండలాన్ని రెండో పైలట్ మండలంగా తీసుకున్నాం. రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించాం. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నాం. బాలిక పుట్టడం అదృష్టంగా భావించాలని 'మా పాప.. మా ఇంటి మణిదీపం' అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పోటీ-పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టాం. మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నాం' అని భట్టివిక్రమార్క వివరించారు.

# అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాలలో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా
- ఒంటరిగానే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్



**నిర్దేశం, హైదరాబాద్:**

అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ. 21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ. 21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటుల బీఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్ లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీం కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

- అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి
- కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం
- ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శలు



**నిర్దేశం, హైదరాబాద్:** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళు లర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే.. తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్నఅంటారని, గల్లీకి వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె-క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళు లర్పిస్తున్నట్లు- తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటు-ంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమర్శిస్తారు. తెలంగాణ ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారంలోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## దమ్ముంటే సస్పెండ్ చేయండి

- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్



**నిర్దేశం, హైదరాబాద్:**

గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. నోటీసులు కాదు.. దమ్ముంటే సస్పెండ్ చేయండంటూ పార్టీ అధిష్టానానికి ఆయన సవాల్ విసిరారు. పార్టీ అధిష్టానం నోటీసులు జారీ చేస్తుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాజా సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ హద్దులను అతిక్రమించడంతో ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకునేందుకు అటు జాతీయ, ఇటు రాష్ట్ర పార్టీ నాయకత్వం సిద్ధమైంది. గత కొద్ది రోజులుగా పార్టీపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తిని వినిపిస్తున్నారు. దీంతో ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనేందుకు జాతీయ నాయకత్వం సిద్ధమైంది. అందులోభాగంగా రాష్ట్ర నాయకత్వానికి కీలక సూచనలు చేసింది. దాంతో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే విషయం అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే రాజా సింగ్ సోమవారం కాస్తా ఘాటుగానే ప్రతిస్పందించారు. తనకు నోటీసులు ఇవ్వడమేంటి.. దమ్ముంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయడంటూ పార్టీ అధిష్టానానికి సూటిగా సవాల్ విసిరారు.రాష్ట్రంలోని పలువురు సీనియర్లపై ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ఈ విషయాన్ని కేంద్ర నాయకత్వం దృష్టికి రాష్ట్ర నాయకత్వం తీసుకు వెళ్లింది. దీంతో కేంద్ర నాయకత్వం రాజాసింగ్‌పై దృష్టి సారించింది. అందులోభాగంగా అతడికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.

## 5న సిట్ ముందుకు ప్రభాకర్ రావు

(మొదటిపేజీ తరువాయి) ఆదేశించింది. పాస్‌పోర్టు అందిన మూడు రోజుల్లో భారత్‌కు తిరిగి రావాలని, సిట్ విచారణకు సహకరించాలని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం స్పష్టం చేసింది.

కేసు నమోదైన తర్వాత ప్రభాకర్ రావు అమెరికాకు వెళ్లగా, ఆయన పాస్‌పోర్టు రద్దు, ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యాయి. అయితే, ఆయన తన ప్రయాణం వైద్య కారణాల కోసమని, కేసు నమోదయ్యే ముందే అమెరికాకు వెళ్లినట్లు వాదించారు.

సిట్ విచారణలో ప్రభాకర్ రావు సహకారం ద్వారా, ఈ అక్రమ ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస్ నాయకుల పాత్ర గురించి కీలక సమాచారం బయటకు రావచ్చని భావిస్తున్నారు. ఈ కేసు బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి నాయకులను ఇరుకున పెట్టే అవకాశం ఉందని, రాజకీయ వర్గాలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. తదుపరి విచారణ ఆగస్టు 5కు వాయిదా పడింది.

## కెనరా బ్యాంక్‌లో భారీ చోరీ

- కుదువ పెట్టిన 59 కిలోల బంగారం మాయం

**నిర్దేశం, బెంగళూరు:** కర్ణాటకలో భారీ చోరీ జరిగింది. కుదువపెట్టిన బంగారాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. ఆలస్యంగా ఈ వ్యవహారం బయటకు వచ్చింది. దీంతో ఖాతాదారుల్లో ఆందోళన నెలకొంది. విజయపుర జిల్లాలోని మంగోలిలో ఉన్న కెనరా బ్యాంకు బ్రాంచిలో దొంగలు పడి 59 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజలు బ్యాంకు రుణాల కోసం తాకట్టు పెట్టిన బంగారం చోరీకి గురైనట్లు విజయపుర ఎస్పీ మీడియాకు వెల్లడించారు. మే 26న కెనరా బ్యాంకు మేనేజర్ ఈ అంశంపై ఫిర్యాదు చేసినట్లు- తెలిపారు. మే 23న సాయంత్రం బ్యాంకు సిబ్బంది తాళం వేసి వెళ్లారు. ఆ మరుసటి రెండు రోజులు మే 24, 25 తేదీల్లో (నాలుగో శనివారం, ఆదివారం) బ్యాంకు మూసి ఉంది. అయితే, మే 26న బ్యాంకు గుమస్తా వచ్చి క్లీన్ చేసేందుకు తెరవగా.. షట్టర్ తాళం కట్ చేసి ఉన్నట్లు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించాక దొంగలు చొరబడినట్లు తేలింది. మొత్తంగా 59 కిలోల బంగారం చోరీకి గురైనట్లు బ్యాంకు అధికారులు నిర్ధారించారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఎనిమిది బృందాలను ఏర్పాటు చేశామని ఎస్పీ వివరించారు.

అయితే, చోరీ ఘటన మే 24, 25 తేదీల్లో రాత్రి జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితులను పట్టుకొని ఈ కేసును ఛేదిస్తామని పోలీసులు తెలిపారు.

## తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

**నిర్దేశం, అమరావతి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ అన్నారు.

## నిర్దేశం చురకలు




తెలంగాణ సాధనలో
తెగిపోని జన బంధం
తలవంచని కిశోరాల
త్యాగాల రుణ గంధం

హైజాక్ చేయాలనే
ఆలోచన మానండి
పార్టీలు మన రాష్ట్రం
ప్రగతి దీక్ష పూనండి



**- వేల్పుల నారాయణ**

## మంత్రి సురేఖ మరోసారి 'మాటల మాయ'లో తడబాటు!



**నిర్దేశం, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ మరోసారి తన 'ప్రసంగ పాటవం'తో అందరినీ ఆశ్చర్యపరిచారు! రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగంలో, "గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు" అంటూ గందరగోళంగా ముగించి, విన్నవారిని కంగుతినిపించారు. ప్రసంగంలో తప్పులతో కూడిన స్క్రిప్ట్ చదవడం కూడా ఆమె స్పెషల్ హైలైట్‌గా నిలిచింది.

ఇటీవల ప్రపంచ సుందరిమణుల కార్యక్రమంలోనూ సురేఖ మాటల్లో తడబడిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఈ తాజా 'మాటల మజాకా' సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, నెటిజన్లకు కామెడీ ఫీస్ట్‌గా మారింది. మంత్రి సురేఖ ప్రసంగాలు ఇలాగే కొనసాగితే, ఆమె త్వరలో 'వ్యంగ్య ప్రసంగాల రాణి'గా రికార్డు సృష్టించడం ఖాయమని నెటిజన్లు జోకులు వేస్తున్నారు!

# కాంగ్రెస్ కమిటీల్లో మహిళలు ఎక్కడ?

**ఐదు కమిటీల్లో కేవలం ఆరుగురు మహిళలకే చోటు..**

**నిర్దేశం, హైదరాబాద్:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కోసం ఏఐసీసీ ఇటీవల ప్రకటించిన ఐదు కమిటీల్లో మహిళలకు తీవ్ర నిర్లక్ష్యం జరిగిందనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. మొత్తం 66 మందితో కూడిన ఈ కమిటీల్లో కేవలం ఆరుగురు మహిళలకు మాత్రమే అవకాశం కల్పించడంపై పార్టీలోని మహిళా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మహిళల ఓట్లు కావాలి, పార్టీ కోసం పని చేయాలి, కానీ పదవుల విషయంలో చిన్నచూపు ఎందుకు?" అని నారీమణులు ప్రశ్నిస్తున్నారు.



రాహుల్ గాంధీ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం గట్టిగా పోరాడుతున్నారు. అయితే, సొంత పార్టీ కమిటీల్లో మహిళలకు ఆ స్థాయిలో ప్రాతినిధ్యం ఎందుకు కల్పించలేదని పలువురు సీనియర్ నాయకులు మండిపడుతున్నారు. రాజకీయ వ్యవహారాల కమిటీలో మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిలకు మాత్రమే చోటు దక్కగా, సలహా కమిటీలో గీతా రెడ్డి, రాజ్యాంగ పరిరక్షణ కమిటీలో అత్రం సుగుణ, జూలూరి ధనలక్ష్మి, డీలిమిటేషన్ కమిటీలో గద్వాల విజయలక్ష్మిలకు మాత్రమే అవకాశం లభించింది. క్రమశిక్షణ కమిటీలో మహిళలకు ఏ ఒక్క స్థానం కూడా దక్కలేదు.

అంతేకాకుండా, కొందరు సీనియర్ నాయకులైన వీ. హనుమంతరావు, జానారెడ్డి, మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వంటి వారిని కూడా కొన్ని కీలక కమిటీల్లో పక్కనపెట్టడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒకరిద్దరు నాయకులకు రెండు కమిటీల్లో అవకాశం ఇవ్వడం కూడా విమర్శలకు కారణమైంది.

"పార్టీ కోసం కష్టపడిన మహిళలకు, సీనియర్లకు సరైన గుర్తింపు ఇవ్వాలి. కమిటీల్లో సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉంది," అని పీసీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతారావు గతంలో గాంధీభవన్‌లో ఆందోళన సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఈ విమర్శలను పరిగణనలోకి తీసుకుంటుందా? లేక మరింత వివాదానికి దారితీస్తుందా? అనేది చర్చనీయాంశంగా మారింది.

## విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

- అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు



**నిర్దేశం, కరీంనగర్:** విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నా మని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు-బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 16 మంది మావోయిస్టుల లొంగుబాటు



**నిర్దేశం, సుక్మా:** కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ఫలితంగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో 16 మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారు. వీరిలో ఆరుగురిపై రూ.25 లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. ఈ లొంగుబాటుతో కెర్లపెండ గ్రామం నక్సల్ రహితంగా మారినట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ వెల్లడించారు.

మావోయిస్టు సిద్ధాంతం "నీచమైనది, అమానవీయమైనది" అని నిరాశతో లొంగిపోయిన వారు పేర్కొన్నారు. 2025 లొంగుబాటు-పునరావాస నీతి కింద ప్రతి లొంగిపోయిన వ్యక్తికి రూ.50,000 ప్రోత్సాహకం, పునరావాస సహాయం అందిస్తారు. భద్రతా బలగాల ఒత్తిడి, ఎదురుకాల్పుల్లో నష్టాల కారణంగా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారని పోలీసులు తెలిపారు.

# న్యూయార్క్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు





**నిర్దేశం, న్యూయార్క్:**

న్యూయార్క్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (నైటా) ఆధ్వర్యంలో బెత్ పేజ్ కమ్యూనిటీ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. బాలోత్సవ్‌తో కూడిన ఈ కార్యక్రమానికి న్యూయార్క్ మెట్రో ప్రాంతంలోని తెలుగు ప్రవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నైటా అధ్యక్షురాలు వాణి అనుగు నేతృత్వంలో ఉత్సాహకరమైన ఏర్పాట్లతో వేడుకలు విజయవంతమయ్యాయి. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఎన్‌ఆర్‌ఐలు ఆకాంక్షించారు. సింగర్స్ సృష్టి చిల్ల, వందేమాతరం తరంగ్ పాటలతో ఉత్సాహాన్ని నింపారు. బాలోత్సవ్‌లో పిల్లలు నృత్యాలు, పాటలు, మ్యాజిక్ షో, మిమిక్రీ వంటి టాలెంట్ షోలతో ఆకట్టుకున్నారు. విజేతలకు నైటా బహుమతులు అందించింది.

కార్యక్రమంలో పారిశ్రామికవేత్త పైళ్ల మల్లారెడ్డి, నైటా వైస్ ప్రెసిడెంట్ రవీందర్ కోడెల, సెక్రటరీ హరిచరణ్ బొబ్బిలి, ట్రెజరర్ నరోత్తం రెడ్డి బీసం, డాక్టర్ రాజేందర్ రెడ్డి జిన్నా, లక్ష్మణ్ రెడ్డి అనుగు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు ఎదురుదెబ్బ

**2.5 టన్నుల పేలుడు పదార్థాలు స్వాధీనం**

**నిర్దేశం, సుందర్‌గఢ్:**

ఒడిశా-ఝార?ండ్ సరిహద్దుల్లో మావోయిస్టుల విధ్వంసక కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. సుమారు 2.5 టన్నుల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

ఒడిశా ఎస్ఓజీ, సీఆర్పీఎఫ్, ఝార?ండ్ జాగ్వార్ ఫోర్స్, సుందర్‌గఢ్ డీవీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. మే 27న రాతి క్వారీ నుంచి మావోయిస్టులు దోచుకున్న జిలాటిన్ స్టిక్స్‌తో కూడిన 200 ప్యాకెట్లను గుర్తించి, మే 28 నుంచి ఐదు రోజుల పాటు సరందా అటవీ ప్రాంతంలో జరిపిన జల్లెడలో ఈ పేలుడు పదార్థాలను స్వాధీనం చేశారు.

ఈ ఆపరేషన్‌లో మావోయిస్టులతో ఎదురుకాల్పులు జరగలేదని, పేలుడు పదార్థాలను సురక్షితంగా తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ స్వాధీనంతో మావోయిస్టులు ఐఈడీల తయారీ, భద్రతా బలగాలపై దాడుల యోచనలకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో కవులు, కళాకారులకు ఘన సన్మానం







**నిర్దేశం, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మంది కవులు, కళాకారులు, సాహితీవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి నగదు పురస్కారంతో సత్కరించింది.

తెలంగాణ ఉద్యమంలో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన శ్రీ ఎక్కా యాదగిరి రావు, శ్రీ అందెశ్రీ, శ్రీ సుద్దాల అశోక్ తేజ, శ్రీ జయరాజు, శ్రీ పాశం యాదగిరి ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్నారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరపున వారి కుటుంబ సభ్యులు, విదేశీ పర్యటనలో ఉన్న శ్రీ గోరటి వెంకన్న తరపున ఆయన కుమార్తె ఈ పురస్కారాలను స్వీకరించారు. వీరి కలం, గళం, ఆట, పాటలు తెలంగాణ ఉద్యమానికి రాచబాట వేసిన స్ఫూర్తిగా నిలిచాయని, రాష్ట్ర ప్రజల తరపున వీరిని గౌరవించడం గర్వకారణమని ప్రభుత్వం పేర్కొంది.

# పుతిన్‌కు షాక్

- ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రష్యా ఎయిర్‌బేస్‌లు ధ్వంసం!
- రష్యా ప్రతిస్పందన ఎలా ఉంటుంది?

ఉక్రెయిన్ రష్యా యుద్ధ ప్రాంతంలో 4200 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, ఐదు ప్రధాన రష్యన్ వైమానిక స్థావరాలను నాశనం చేసిన డ్రోన్ దాడి సైనిక చరిత్రలో అద్భుతంగా నిలిచింది. ఈ దాడిలో 70కి పైగా రష్యన్ యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి.

ఎలా జరిగింది? ఉక్రెయిన్ కార్గో ట్రక్కులలో తప్పుడు పైకప్పులు ఏర్పాటు చేసి, వందలాది GPS గైడెడ్ డ్రోన్‌లను దాచింది. ఈ ట్రక్కులు పాలు, బియ్యం వంటి వస్తువులతో లోడ్ చేయబడి, రష్యన్ గుర్తింపు కార్డులతో సరిహద్దు దాటాయి. ఎయిర్‌బేస్ సమీపంలో ట్రక్కులను ఆపి, రిమోట్‌తో పైకప్పులను తెరవగానే డ్రోన్‌లు లక్ష్యాలపై దాడి చేశాయి. డ్రైవర్లు ఆత్మాహుతి మిషన్‌లో తమను తాము పేల్చుకున్నారు, దేశభక్తికి అసాధారణ ఉదాహరణగా నిలిచారు.

రష్యాకు అవమానం? ఈ దాడి రష్యా గూఢచార సంస్థ FSBకి చరిత్రలోనే అత్యంత అవమానకరమైన ఓటమిగా నిలిచింది. ఒలెన్యా, బెలాయా, ఇవానోవో, డయాగిలేవో వంటి ఎయిర్‌బేస్‌లు పూర్తిగా నాశనమయ్యాయి. ఉక్రెయిన్ గూఢచార సంస్థ DIU మరియు పాశ్చాత్య ఫైవ్ ఐస్ నెట్‌వర్క్ FSBని మట్టికరిపించాయి.



పుతిన్ ప్రతీకారం? డోనాల్డ్ ట్రంప్ గతంలో పుతిన్‌ను హెచ్చరించారు: "ఒప్పందం కుదరకపోతే రష్యాకు చెడు జరుగుతుంది." ఇప్పుడు పుతిన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. రష్యా ఉక్రెయిన్‌పై భీకర ప్రతీకార దాడి చేస్తుందా లేదా యూరప్‌లో చిన్న దాడితో హెచ్చరిస్తుందా అనేది అంచనా. ఈ దాడి రష్యా గూఢచార వ్యవస్థ లోపాలను బహిర్గతం చేసింది.

భారతదేశంలో పాఠం? భారతదేశంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తానీ స్లీపర్ సెల్‌లు పట్టుబడ్డాయి. మోడీ ప్రభుత్వం 2014 నుండి RA&AW, IBలను బలోపేతం చేసింది, ఇప్పుడు భారత నిఘా వ్యవస్థ ప్రపంచంలో అత్యంత విశ్వసనీయమైనదిగా నిలిచింది. దేశ భద్రత సైన్యం మరియు నిఘా సంస్థల కళ్ళపై ఆధారపడుతుంది. తదుపరి ఏమిటి? ఉక్రెయిన్ ఈ సాహసోపేత చర్య చరిత్రలో నిలిచింది. ఇప్పుడు తదుపరి అధ్యాయాన్ని రష్యా రాస్తుందా లేదా ఉక్రెయినా? పుతిన్ ప్రతిష్ట ప్రమాదంలో ఉంది, ఉక్రెయిన్‌పై కఠిన శిక్ష తప్పదని తెలుస్తోంది.

**- మారబోయిన మనోజ్ఞ ద్రితి**

## ఆదివాసీలపై హత్యాకాండను ఆపాలి



**నిర్దేశం, నర్సంపేట:**

కేంద్ర, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు ఆపరేషన్ కగారు పేరిట ఆదివాసీలు, మావోయిస్టులపై జరుగుతున్న హత్యాకాండలను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ నాయకులు గుర్రం విజయ్ కుమార్, ఆరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. నర్సంపేటలోని సిటిజన్ క్లబ్‌లో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ, అడవులు, ఖనిజ సంపదలను కార్పొరేట్లకు కట్టబెట్టడం ఆపాలని, సీజ్ ఫైర్ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, 1/70, పెసా, అటవీ హక్కుల చట్టం-2006ను అమలు చేయాలని కోరారు.

సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో హత్యాకాండలపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని, ఆదివాసీ గ్రామాలను తగలబెట్టడం, వారిని నిర్బంధించడం వంటి చర్యలను ఖండించారు. బ్రిటిష్ కాలంలో ఆదివాసీలు కొమురం భీం, బిర్సా ముండా వంటి వీరుల నాయకత్వంలో సంపద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్రను గుర్తు చేశారు. నీటి మీది గుండ్లలాంటి స్వాతంత్ర్యం తప్ప, నిజమైన స్వేచ్ఛ లభించలేదని, ప్రజాస్వామ్యం కాగితంపైనే మిగిలిందని విమర్శించారు. కార్పొరేట్ల కోసం ఆదివాసీలను అడవుల నుంచి గెంటివేస్తూ, ఎన్‌కౌంటర్ల పేరి ట హత్యలు చేస్తున్నారని, మే 21న మావో యిస్టు నాయకుడు నంబాల కేశవరావుతో సహా 26 మందిని చిత్రహింసలకు గురిచేసి హతమార్చినట్లు ఆరోపించారు. ఈ దారుణాలను ఐక్యరాజ్యసమితి, సుప్రీంకోర్టు సీరియస్‌గా పరిగణించి విచారణ చేపట్టాలని కోరారు.

సదస్సులో రైతు కూలీ సంఘాల నాయకులు, ప్రజా కవులు, ఉద్యమకారులు పాల్గొని, అంబేద్కర్ సెంటర్ నుంచి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు.

# బీసీ కులగణన దేశానికి ఆదర్శం

- అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**నిర్దేశం, సిద్దిపేట:** బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు- చేసి, నిర్మూలించామని చెప్పారు.

## సంపాదకీయం

# విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !



ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిడంద్రలు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది.

ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

# తలనొప్పిగా మారిన మేఘా వేమూరి

## పాలస్తీనాకు మద్దతు పలికిన తెలుగు అమ్మాయి



**నిర్దేశం, హైదరాబాద్:**

అమెరికా భారతీయ విద్యార్థులకు ఉన్నత విద్యకు ఒక ప్రధాన గమ్యస్థానంగా ఉంది. అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు, అధునాతన పరిశోధన సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు లక్షలాది భారతీయ విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. 2024లో, 3 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసిస్తున్నారని అంచనా. అయితే, ఇటీవలి సంవత్సరాలలో, వీసా నిబంధనలు, రాజకీయ వాతావరణం, మరియు క్యాంపస్ వివాదాలు ఈ ప్రయాణాన్ని సంక్లిష్టం చేస్తున్నాయి. అమెరికాలో చదువుకోవాలనే ఆకాంక్ష ఉన్న భారతీయ విద్యార్థులకు వీసా పొందడం అతిపెద్ద సవాలుగా మారింది. ట్రంప్ పరిపాలనలో అమలైన కఠిన ఇమ్మిగ్రేషన్ విధానాలు ఊ%-%1 విద్యార్థి వీసాల ప్రక్రియను కఠినతరం చేశాయి. మరోవైపు చిన్న నిబంధన ఉల్లంఘనలు, ఉదాహరణకు, ట్రాఫిక్ జరిమానాలు లేదా తరగతులకు హాజరు కాకపోవడం వంటి కారణాలతో వీసాలు రద్దు చేయబడుతున్నాయి. 2023లో, దాదాపు 7 వేల మంది భారతీయ విద్యార్థులు వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో ఉండిపోయారని నివేదికలు తెలిపాయి. చదువు పూర్తయిన తర్వాత ఉపాధి కోసం వీసా పొందడం కూడా కష్టతరమైంది, ఇది భారతీయ విద్యార్థులకు ఆర్థిక ఒత్తిడిని పెంచుతోంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ పథకం భారతీయ విద్యార్థులకు చదువు తర్వాత అమెరికాలో పని అనుభవం పొందే అవకాశాన్ని అందిస్తుంది. అయితే, ఈ పథకాన్ని రద్దు చేయాలనే ప్రతిపాదనలు విద్యార్థులలో ఆందోళన కలిగిస్తున్నాయి. రద్దు అయితే, విద్యార్థులు చదువు పూర్తయిన వెంటనే దేశం విడిచి వెళ్లవలసి ఉంటుంది, ఇది వారి కెరీర్ ఆకాంక్షలను దెబ్బతీస్తుంది. ఈ విధానం ముఖ్యంగా (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) విద్యార్థులను ప్రభావితం చేస్తుంది, ఎందుకంటే భారతీయ విద్యార్థులలో ఎక్కువ మంది ఈ రంగాల్లో చదువుతున్నారు.అమెరికా విశ్వవిద్యాలయాలలో రాజకీయ ఆందోళనలు, వివాదాలు భారతీయ విద్యార్థులను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఉదాహరణకు, పాలస్తీనా-ఇజ్రాయెల్ సంఘర్షణ సంబంధిత ఆందోళనలలో పాల్గొన్న విద్యార్థులు క్రమశిక్షణా చర్యలను ఎదుర్కొంటున్నారు.ఇటీవలి కొన్ని సంఘటనలలో, ఆందోళనలలో పాల్గొన్న విదేశీ విద్యార్థుల వీసాలపై చర్యలు తీసుకోవడం లేదా విశ్వవిద్యాలయ అడ్మిషన్లపై ఆంక్షలు విధించడం జరిగింది.ఈ విధమైన సంఘటనలు విద్యార్థులను క్యాంపస్ కార్యకలాపాలలో పాల్గొనడానికి భయపడేలా చేస్తున్నాయి, ఇది వారి విద్యా అనుభవాన్ని పరిమితం చేస్తుంది.అమెరికాలో చదువు ఖర్చు ఎక్కువగా ఉండటంతో, భారతీయ విద్యార్థులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒక సంవత్సరం ట్యూషన్ ఫీజు, జీవన ఖర్చులు సగటున 50 వేల డాలర్ల నుంచి 70 వేల డాలర్ల వరకు ఉంటుంది. ఇది చాలా మంది భారతీయ కుటుంబాలకు భారమైనది. తాజాగా ఎంఐటీ యూనివర్సిటీలో చదువుతున్న తెలుగు మూలాలు ఉన్న అమ్మాయి మెఘా వేమూరి గ్రాడ్యుయేషన్ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారతీయ విద్యార్థుల అమెరికా చదువులను మరింత జఠిలం చేసే అవకాశం కనిపిస్తోంది. అమెరికా పౌరసత్వం ఉన్న మెఘా మేమూరి గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడారు. ఇజ్రాయెల్ పాలస్తీనాను కనుమరుగు చేయాలని చూస్తోందని విమర్శించారు. ఎంఐటీ యూడా ఈ హింసలో భాగస్వామి అని పేర్కొన్నారు. అయితే విద్యార్థులకు మాత్రం వర్సిటీ మద్దతు ఇస్తుందని తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అమెరికాలో చదువులోకవాలనుకుంటున్న, చదువుకుంటున్న, అమెరికా వెళ్లాలనుకుంటున్నవారి అవకాశాలకు ఆటంకంగా మారాయి.

మెఘా వేమూరి మాట్లాడడానికి ఎన్నో అంశాలు ఉన్నాయి. ఇక్కడ మరో విషయం ఏమిటంటే అమె అండర్ గ్రాడ్యుయేట్. అంటే టీనేజీ అమ్మాయే. అయినా అంత మెచ్యూరిటీగా ఆలోచించడం అభినందనించాల్సిన అంశం. చాలా మంది మెఘాను అభినందిస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. అయితే ఎంఐటీ యాజమాన్యం మాత్రం ఆమె గ్రాడ్యుయేషన్ సెర్మనీకి రాకుండా నిషేధించింది. ఇక మెఘా వేమూరికి మాట్లాడడానికి ఉక్రెయిన్ - రష్యా, పహల్గాంతోపాటు అనేక అంశాలు ఉన్నాయి. కానీ ఆమె తనకు గుర్తింపు తెచ్చే అంశాన్ని మాత్రమే ఎంచుకుంది. సాధారణంగా గ్రాడ్యుయేషన్ సెర్మనీలో అందరూ ప్రశంసనీయమైన ప్రసంగం చేస్తారు. మెఘా మాత్రం వివాదాస్పద అంశం ఎంచుకుని తాను గుర్తింపు తెచ్చుకుంది. కానీ, భారతీయుల అమెరికా చదువుల కలకు ఆటంకాలు సృష్టించింది.

### శాసన మండలిలో

# రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

**నిర్దేశం, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్, అమీర్ అలీఖాన్, అంజిరెడ్డి, దయ నంద్, తక్కెళ్ళపల్లి రవిందర్ రావు, వాణీదేవి, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా' నరసింహా చార్యులు తది తరులు పాల్గొన్నారు.





### బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చింది బీజేపీయే

**నిర్దేశం, హైదరాబాద్:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించిందని, నీతి, నిజాయితీలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీకి మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు.

సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కిషన్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మందికి పైగా ఆత్మబలిదానాలు చేసుకున్నారని, వారి త్యాగాలను స్మరించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. "నీళ్లు, నిధులు, నియామకాలు" అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, వాటిని తెలంగాణ ప్రజలకు కాకుండా తమ కుటుంబానికి, పార్టీ నాయకులకు పంచిపెట్టిం దని ఆరోపించారు. "బంగారు తెలంగాణ కాలేదు కానీ, కేసీఆర్ కుటుంబం మాత్రం బంగారమైంది" అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని, పాలనలో ఎలాంటి మార్పు లేదని దుయ్యబట్టారు. "నిన్న కేసీఆర్ తెలంగాణ పాలిట దెయ్యం అన్న సోనియా గాంధీ, ఇవాళ రేవంత్ రెడ్డికి దేవత అయ్యారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా?" అని ప్రశ్నించారు. దోపిడీలో, దగా చేయడంలో రెండు పార్టీల మధ్య తేడా లేదని, అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు.

తెలంగాణ ఏర్పాటు కోసం బీజేపీ చిత్తశుద్ధితో పోరాడిందని, పార్లమెంటులో తెలంగాణకు మద్దతుగా నిలిచిందని గుర్తుచేశారు. అనేక రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాలు మూడోసారి, నాలుగోసారి అధికారంలోకి వస్తున్నాయంటే, దానికి కారణం అంకితభావంతో, నీతి నిజాయితీలతో పనిచేయడమేనని అన్నారు. "తెలంగాణ అభివృద్ధి బాధ్యతను నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో బీజేపీ తీసుకుంటుంది. సకల జనుల ఆకాంక్షలను నెరవేరుస్తాం. తెలంగాణ అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వం" అని హామీ ఇచ్చారు. ఈ రెండు అవినీతి పార్టీలను పాతరేసి, బీజేపీ జెండా ఎగరేయాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు.

# విద్యారంగ బడ్జెట్ పెరగాలి

## అప్పడే విద్యారంగ అభివృద్ధి సాధ్యం

**నిర్దేశం, న్యూఢిల్లీ :**

కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో ఢిల్లీ రాష్ట్రం విద్యారంగానికి తన బడ్జెట్‌లో అత్యధికంగా 25శాతం నిధులను కేటాయించగా వెనుకబడిన రాష్ట్రంగా చెప్పుకొనే బీహార్ తన బడ్జెట్‌లో విద్యకు 19శాతం నిధుల్ని కేటాయించింది. చివరకు జార్ఖండ్ కూడా తన బడ్జెట్‌లో 16శాతం నిధుల్ని కేటాయించింది. ఒక్క తెలంగాణ మినహా దాదాపుగా అన్ని రాష్ట్రాలు విద్యారంగానికి తమ బడ్జెట్‌లలో 10శాతం నుంచి 16శాతం నిధులు కేటాయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పీఆర్ఎస్ ఇండియా అనే సంస్థ రూపొందించిన 'స్టేట్ ఆఫ్ స్టేట్ ఫైనాన్సెస్' రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు అనే నివేదికలో ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయి.




2014-15 బ్జడెట్‌లో 10.89శాతం నిధులను కేటాయించిన 2021-22లో రాష్ట్ర బ్జడెట్ పరిమాణం రూ.2 లక్షల 30 వేల కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించినది రూ.15,608 కోట్లు (6.78శాతం). తెలంగాణలో అక్షరా స్యత రేటు 71.08 శాతం. దేశంలో అక్షరాస్యత సగటు రేటు 77.7శాతం. అక్షరాస్యతలో దేశంలో తెలంగాణది 24వ స్థానం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 281 బీసీ గురుకులాలు; 192 మైనార్టీ గురుకులాలు ఉండగా వీటిల్లో ఒక్కదానికి కూడా సొంత బిల్డింగ్ లేదు. 268 ఎస్సీ గురుకులాలు ఉండగా అందులో 150 ఇప్పటికీ కిరాయి భవనాల్లో ఉన్నాయి. 180 ఎస్టీ గురుకులాలు ఉండగా అందులో 30 ఇంకా అద్దె భవనాల్లో ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్లు 1700కు పైగా ఉండగా అందులో 4 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ భవనాల్లో అత్యధికం శిథిలావస్థకు చేరాయి. స్టూడెంట్ల సంఖ్యకు సరిపడా డార్మెటరీలు, డైనింగ్ హాల్స్, వాష్‌రూములు లేవు. బాత్‌రూములకు రోజూ నీరు రాదు. దాంతో 3, 4 రోజులకొకసారి మాత్రమే స్టూడెంట్లు స్నానం చేయగలుగుతున్నారు.తెలంగాణలో

ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అని ప్రకటించిన సిఎం రేవంత్ ముందుగా ఉన్న సంక్షేమ స్కూళ్లను పటిష్టం చేయాల్సి ఉంది.

# గ్రంథాలయల ఆవశ్యకతను గుర్తించాలి

- పాఠశాల్లలో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి
- స్కూలుకో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**నిర్దేశం, నిజామాబాద్:**

సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాక రానురాను గ్రంధాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. పిల్ల్లో సృజనాత్మకతను పెంచాల్సిన అవసరం ఉంది. అందుకు పుస్తక పఠనం అవసరం. ఇది గ్రంథాలయాలతోనే సాధ్యం. అయితే ఇంటర్ నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్య పుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందు బాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి

తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు.



ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదువేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత' గా పేరు పొందారు. ఇప్పుడు గ్రంథాలయ ఉద్యమం మరోమారు చేయాల్సి ఉంది. ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.



# సినీ నిర్దేశం

## ఖరీదైన వస్తువులకు నేను దూరం: మృణాల్

మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మాములుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడరు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్‌లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షలోనే ఉంటాయి.

ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుందట.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది.

అయితే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్ని నా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పకొచ్చింది. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి..

'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్ లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.

### "దండుపాళ్యం - కేజీఎఫ్ - కాంతారా" కోవలో తెలుగులోనూ సంచలనం సృష్టించే "డేంజర్ బాయ్స్"



కన్నడలో అనూహ్య విజయం సాధించి వసూళ్ల వర్షం కురిపించిన "అపాయవీడి హెచ్చరిక" చిత్రం "డేంజర్ బాయ్స్" పేరుతో తెలుగు ప్రేక్షకులను సైతం ఉర్రూతలూగించేందుకు సన్నద్ధమవుతోంది. ప్రముఖ దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రి-రిలీజ్ వేడుక హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా నిర్వహించారు!!

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ "డేంజర్ బాయ్స్" ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా... టీజర్ ను ప్రముఖ దర్శకనిర్మాత డాక్టర్ లయన్ సాయివెంకట్, పాటలను ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ సత్యవర్ధన్ విడుదల చేశారు. ట్రైలర్ ను తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం బెంగళూర్ నుంచి మొత్తం చిత్రబృందం హైదరాబాద్ రావడం విశేషం!!

"దండుపాళ్యం, కేజిఎఫ్ కాంతారా" చిత్రాల కోవలో... కన్నడలో అనూహ్య విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించడం ఖాయమని అతిధులు పేర్కొన్నారు. ఈ ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే... ఈ చిత్రం మరో "మంజమల్ బాయ్స్" అవుతుందనిపిస్తోందని వారు తెలిపారు.

## వీరమల్లు ట్రైలర్ కోసం ఆత్రుత




పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అనేక వాయిదాల తర్వాత జూన్ 12న మూవీ రిలీజ్ చేస్తున్నారు. కానీ ఇంకా ప్రమోషన్లు స్టార్ట్ చేయలేదు. ట్రైలర్ విడుదల కోసం ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వస్తోంది. ఇంకా పది రోజులే ఉంది.. ఇంకెప్పుడు రిలీజ్ చేస్తారంటూ ఫ్యాన్స్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిర్మాత ఏఎం రత్నం ట్రైలర్ రిలీజ్ డేట్ మీద క్లారిటీ- ఇచ్చారు. ఫ్యాన్స్ ఆవేదన నాకు తెలుసు. వారు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. కానీ సెకండ్ హాఫ్ లో సీజీ వర్క్ చాలా పెండింగ్ ఉంది. ఆ పనులు స్పీడ్ గా సాగుతున్నాయి. అతి త్వరలోనే వాటిని కంప్లీట్ చేసి రిలీజ్ చేస్తాం అన్నారు ఆ పనులన్నింటినీ దృష్టిలో పెట్టుకునే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించాం. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు టైమ్ పడుతుంది' అంటూ నిర్మాత చెప్పారు. చూస్తుంటే రెండు మూడు రోజుల్లో ట్రైలర్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. పవన్ కల్యాణ్ కూడా ప్రమోషన్లలో పాల్గొనేందుకు డేట్స్ కేటాయించాడంట. రెండు కీలక ఇంటర్వ్యూలు, మూడు భారీ ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమా కోసం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారని టాక్.

## ధీ మంచి టాలెంటెడ్ సింగర్
### చిన్మయికి పాజిటివ్ కితాబు



స్టార్ సింగర్ చిన్మయి మీద కోలీవుడ్‌లో కొన్నేళ్ల నుంచి సింగింగ్ అవకాశాలు, డబ్బింగ్ ఆఫర్లు ఇవ్వొద్దని అక్కడ బ్యాన్ ఉంది. అయినా కూడా కొంత మంది మేకర్లు మాత్రం ఆమెతో పని చేస్తూనే ఉన్నారు. మరీ ముఖ్యంగా తెలుగులో అయితే ఆమెకు ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇక తాజాగా 'థగ్ లైఫ్' చిత్రంలోనూ చిన్మయి పాట పాడింది. ఆ పాటను తమిళంలో సింగర్ ధీ ఆలపించగా. తెలుగు, హిందీలో మాత్రం చిన్మయి పాడారు. అయితే థగ్ లైఫ్ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో, సింగర్ ధీ అందుబాటులో లేక పోవడంతో ఆ పాటను తమిళ్ లో చిన్మయి పాడారు. ఆ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో ఇంత మంచి వాయిస్‌ని ఇన్ని రోజులు ఎలా మిస్ అయ్యారు.. ఆమె మీదున్న బ్యాన్‌ను తీసేయండని నెటిజన్లు కామెంట్లు- చేస్తూ వచ్చారు.. అయితే తాజాగా దీని మీద చిన్మయి స్పందించింది.. 'సింగర్ ధీ అందుబాటులో లేకపోవడంతో నేను ఆ పాట పడాల్సి వచ్చింది. ఇంత రెస్పాన్స్ వస్తుందని అనుకోలేదు.

### మీ నెగెటివ్ ప్రచారం నా సినిమాను ఆపలేవు
## ధనుష్ ఆవేశ పూరిత స్పీచ్




కుబేర'తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్. ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం 'కుబేర'. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానాయికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో కుట్రలు చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్‌లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 సంవత్సరాలుగా నా వెంటే ఉంటు-న్నారు. ఆనందంగా జీవించాలని మనం బలంగా కోరుకోవాలి. అది మనలోనే.. మనతోనే ఉంటుంది. నా వరకూ నేను మంచి భోజనం చేసి సంతోషిస్తాను. అదే నాకు ఆనందం. మన సంతోషానికి మించింది ఏమీ ఉండదని తెలిపారు. ఇక ఇదే ఈవెంట్‌లో దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'కుబేర'లో ఈ పాత్ర ధనుష్ కాకుండా మరెవ్వరూ చేయలేరన్నారు. అద్భుతంగా నటించారని.. నేషనల్ అవార్డు కచ్చితంగా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

### కమల్ క్షమాపణలు చెప్పేవరకు
## థగ్‌లైఫ్ ఆపాల్సిందే
### కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరికలు

కమల్ హాసన్ తన కొత్త సినిమా థగ్ లైఫ్ కర్ణాటకలో విడుదల కష్టంగానే ఉంది. ఆయన క్షమాపణ చెబితే తప్ప విడుదలకు అంగీకరించమని అక్కడి సినీ వర్గాలు హెచ్చరించాయి. కన్నడ తమిళం నుంచి పుట్టిందని కామెంట్స్ చేయడం వివాదానికి కారణమైంది. కర్ణాటకలోని ప్రజలు, పలు సంఘాలు కమల్ హాసన్ తీరును తప్పుపట్టాయి. ఆయన సినిమా విడుదలకు అనుమతించబోమని హెచ్చరించాయి. కమల్ హాసన్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పకుంటే, ఆయన సినిమా థగ్ లైఫ్‌ని రాష్ట్రంలో విడుదలకు అనుమతించ బోమని కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరించింది. ఆయన క్షమాపణ చెప్పకపోతే, థగ్ లైఫ్ కర్ణాటకను నడవదు. ఇది ఇండస్ట్రీ గురించి కాదు, ఇది రాష్ట్రం గురించి. రాజకీయ పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి, కన్నడ అనుకూల సంస్థలు ఆయన స్పందించాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. ఆయన క్షమాపణ లేకుండా సినిమా విడుదల కష్టం.

## నిఖిల్ బర్త్ డే సందర్భంగా మ్యాసీవ్ ఎపిక్ 'స్వయంభు' పోస్టర్ రిలీజ్




యూనిక్ స్టార్ నిఖిల్ 'కార్తికేయ 2' పాన్ ఇండియా స్థాయి విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఇప్పుడు మరో పాన్ ఇండియా వెంచర్ 'స్వయంభు'తో వస్తున్నాడు, ఇది అతని 20వ మైల్ స్టోన్ మూవీ. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ గ్రాండ్-స్కేల్ హిస్టారిక్ యాక్షన్ ఎపిక్ మూవీ ప్రస్తుతం నిర్మాణంలో వుంది. ఈ చిత్రంలో నిఖిల్ మునుపెన్నడూ చూడని అవతార్ లో ఒక లెజెండరీ యోధునిగా కనిపిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో పాన్-ఇండియా విజన్‌తో రూపొందిస్తున్నారు.

స్వయంభు టీం నిఖిల్ పుట్టినరోజున పవర్ ఫుల్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. నిఖిల్, సంయుక్త యుద్ధ నేపథ్యంలో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. నిఖిల్ యుద్ధం మధ్యలో కత్తి పట్టుకుని యోధుడిలా పవర్ ఫుల్ గా కనిపించారు. అతని పక్కన, సంయుక్త విల్లు బాణంతో నిలబడి టార్గెట్ ని చేరుకున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది.

సెంగోల్ శక్తి, ధర్మానికి చిహ్నం. ప్రాచీన రాజ్యాల నుండి భారతదేశ స్వాతంత్ర్యం వరకు, సెంగోల్ ఎంతో ప్రాముఖ్యత వుంది. మన ప్రాచీన చరిత్ర ప్రకారం, శ్రీ రాముడు సెంగోల్‌ను నీతిమంతమైన పాలనకు చిహ్నంగా అందుకున్నారు, ఇది న్యాయమైన నాయకత్వానికి ఉదాహరణగా నిలిచింది.ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదేశ గొప్ప వారసత్వానికి నివాళులర్పిస్తూ కొత్త పార్లమెంట్ భవనంలోని స్పీకర్ సీటు దగ్గర సెంగోల్‌ను ప్రతిష్టించారు.ఇప్పుడు, స్వయంభు ఈ శక్తివంతమైన నేపథ్యాల చుట్టూ అద్భుతమైన కథతో వస్తోంది. రాబోయే టీజర్ ఈ ఎక్సయిటింగ్ వరల్డ్ ని మరింత రివిల్ చేయనుంది.నభా నటేష్ ఈ చిత్రంలో మరో హీరోయిన్ గా నటిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందించగా, కెకె సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాహరన్, రవీంద్ర ప్రొడక్షన్ డిజైనర్లు.

**తారాగణం: నిఖిల్, సంయుక్త, నభా నటేష్**

NIRDHESHAM.COM

నిర్దేశం
మన దిశా నిర్దేశం




# విప్లవ జ్వాల

**ఎపిసోడ్ - 6**



యాటకర్ల మల్లేష్
చీఫ్ ఎడిటర్, నిర్దేశం

> "విప్లవం అంటే విందు భోజనం కాదు. తుపాకీ తూటాలకు ఎదురొడ్డి, ప్రాణాలను గడ్డిపోచలా భావించి, నక్సలైట్లు పోరాటం చేస్తారు. పోలీసులకు పట్టుబడినా, ఎన్ని చిత్రహింసలు పెట్టినా, ప్రాణం పోయినా, పార్టీ రహస్యాలను ఎప్పటికీ బయటపెట్టరు. అంతేకాదు, పోలీసు నిర్బంధంలో భోజనం చేయడం కష్టం, స్నానం చేయడం అసాధ్యం. ఇదంతా పేదలను దోపిడీ చేయని నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం వారి సాయుధ పోరాటం"




నక్సలైట్ స్వామి ఆయన భార్య సులోచన..




స్వామి కూతురు లావణ్య.. కుమారుడు రమేష్

సూర్యుడు ఆకాశంలో ధగధగా మండుతూ, పచ్చని పొలాలను, గాలిలో ఊగుతున్న చెట్లను తన కిరణాలతో ముద్దాడుతున్నాడు. గ్రామంలోని పిల్లలు మట్టిలో గోలీలు ఆడుకుంటూ, ఒక చిన్నారి బోరును కొడుతూ నీళ్లతో ఆనందంగా ఆడుతోంది. ఆరేడేళ్ల బాలుడు సైకిల్ తొక్కుతూ, ఊరి వీధుల్లో హాయిగా తిరుగుతున్నాడు. గుడిసెలో గణేష్, అంజలి, శ్యామ్, నాగరాజ్, మానస, పెద్దన్న మల్లేష్‌తో కూర్చుని, నక్సలైట్ ఉద్యమం, ఎన్‌కౌంటర్‌ల గురించి తీవ్రంగా చర్చిస్తున్నారు. పాత మట్టి గోడలు, గడ్డి కప్పు, చిన్న వసారాతో ఉన్న ఆ గుడిసె చుట్టూ, పొల్యూషన్ లేని గ్రామీణ వాతావరణం హైదరాబాద్ నగర జీవనానికి పూర్తి విరుద్ధంగా నిలుస్తోంది.

మల్లేష్, తనతో వచ్చిన విలేకరుల బృందం ముందు కూర్చుని, నక్సలైట్ ఉద్యమం యొక్క రక్తసిక్త గతాన్ని గంభీరంగా వివరిస్తున్నాడు. అంజలి నోట్‌బుక్‌లో రాసుకుంటూ, శ్యామ్ కెమెరా సిద్ధం చేస్తూ ఆసక్తిగా వింటున్నాడు. మానస భావోద్వేగంతో మల్లేష్ వైపు చూస్తూ, నాగరాజ్ ఉత్సాహంగా ప్రశ్నలు వేస్తున్నాడు.

"విప్లవం అంటే విందు భోజనం కాదు. తుపాకీ తూటాలకు ఎదురొడ్డి, ప్రాణాలను గడ్డిపోచలా భావించి, నక్సలైట్లు పోరాటం చేస్తారు. పోలీసులకు పట్టుబడినా, ఎన్ని చిత్రహింసలు పెట్టినా, ప్రాణం పోయినా, పార్టీ రహస్యాలను ఎప్పటికీ బయటపెట్టరు. అంతేకాదు, పోలీసు నిర్బంధంలో భోజనం చేయడం కష్టం, స్నానం చేయడం అసాధ్యం. ఇదంతా పేదలను దోపిడీ చేయని నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం వారి సాయుధ పోరాటం" మల్లేష్ గంభీరంగా చెప్పాడు.

"సార్, నక్సలైట్లకు సంబంధించిన నమ్మలేని నిజం ఒకటి చెప్పండి!" నాగరాజ్ ఉత్సాహంగా అడిగాడు.

మల్లేష్, జర్నలిస్ట్‌గా ఎన్నో అనుభవాలు చూసినవాడు. అతని కళ్లలో బాధ మెరిసింది. గతంలోకి తొంగిచూస్తూ, "దళ కమాండర్ స్వామి, కామారెడ్డి జిల్లా, సదాశివ్‌నగర్ మండలం, ఇస్రోజివాడి గ్రామస్తుడు. నిజామాబాద్ జిల్లా, జక్రాన్‌పల్లి మండలం, పడఖల్ గ్రామంలో 23 గంటలు పోలీసులు, నక్సలైట్ల మధ్య కాల్పులు జరిగినప్పుడు నేను ప్రత్యక్ష సాక్షిని. వందలాది పోలీసులు ఇంటి చుట్టూ తుపాకులు ఎక్కుపెట్టి పట్టుకుని ఉండగా, స్వామి తప్పించుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. పత్రికలు స్వామి గురించి కథలు కథలుగా రాశాయి. కానీ, అతను తప్పించుకోవడాన్ని జీర్ణించుకోలేని పోలీసులు, స్వామి భార్య సులోచన, పిల్లలపై దాడులు చేశారు. సులోచనను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారు. సులోచన తన పిల్లలను, ఇంటిని వదిలి, స్వామి విప్లవ బాటలో చేరింది. అయినా, పోలీసుల హింస ఆగలేదు. స్వామి పిల్లలు, పదేళ్ల రమేష్, పన్నెండేళ్ల లావణ్యపై ఒత్తిడి చేశారు. 'మీ తల్లిదండ్రులను లొంగిపోమని చెప్పండి' అని ఎస్ఐ బెదిరించాడు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆ అక్కాతమ్ముడు కూడా తల్లిదండ్రుల విప్లవ బాటలో చేరారు. ఇప్పుడు వారు ఎక్కడున్నారో తెలియదు, కానీ పెద్ద నక్సలైట్ నాయకులైనట్లు ప్రచారం"మల్లేష్ బాధతో వివరించాడు.

"నిజమా, సార్? నమ్మశక్యం కావడం లేదు. వారు ఇప్పుడు ఎక్కడున్నారు?" శ్యామ్ ఆశ్చర్యంగా అడిగాడు.

"స్వామిని నిజామాబాద్ పోలీసులు టార్గెట్ చేయడంతో, పార్టీ అతన్ని దండకారణ్యంలోకి పంపింది. సులోచన కూడా దండకారణ్యంలో పనిచేస్తూ, కొన్నేళ్లకు ఆరోగ్యం క్షీణించి మరణించింది. స్వామి పిల్లలు, లావణ్య, రమేష్, దండకారణ్యంలో పెద్ద నక్సలైట్ నాయకులుగా ఎదిగారు" మల్లేష్ గుండెలు బరువెక్కిన గొంతుతో చెప్పాడు.

"అంటే, స్వామి కుటుంబం మొత్తం పేదల కోసం తుపాకీ పట్టిందన్నమాట. కానీ, వారు ఆశించే విప్లవం ఎప్పుడు వస్తుంది?" మానస వైరాగ్యంతో అడిగింది.

"మనం ఈ బీర్‌పూర్ కథను పూర్తి చేసి, హైదరాబాద్ వెళ్లే ముందు, స్వామి ఇంటికి వెళ్లి, అతని కుటుంబం యొక్క వాస్తవ పరిస్థితిని తెలుసుకుందాం" మల్లేష్ నిశ్చయంగా చెప్పాడు.

"తప్పకుండా వెళ్దాం, సార్!" శ్యామ్ ఉత్సాహంగా అన్నాడు.

"స్వామి లాంటి కుటుంబాలు చాలా ఉన్నాయి. అంతేకాదు, కొండపల్లి సీతారామయ్య కుమారుడు చందు, వరంగల్ ఎన్ఐటీలో బీటెక్ చదువుతూ, తండ్రి బాటలో నడిచాడు. నక్సల్‌బరీ ఉద్యమ నిర్మాత చారు మజుందార్‌ను కలిశాడు. కానీ, పోలీసులు రహస్యాల కోసం చందును హింసించి, హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించారు" మల్లేష్ వివరించాడు.

బృందం ఒక్క క్షణం మౌనంగా ఉండిపోయింది.

"ఇంకో చెడు వార్త చెప్పాలి" మల్లేష్ గంభీరంగా అన్నాడు.

"అయ్యో, ఇందులో చెడు వార్త ఏముంటుంది?" పెద్దన్న ఆందోళనగా అడిగాడు.

"పడఖల్ ఎన్‌కౌంటర్‌పై విచారణ చేసిన నక్సలైట్లు, నిజాలు తెలుసుకోకుండా, గైండ్ల గంగారెడ్డి, పెంటాల (గుండెటి) గంగారెడ్డిలు పోలీసులకు సమాచారం ఇచ్చారని భావించి, ప్రజల సమక్షంలో వారిపై కాల్పులు జరిపారు. పెంటాల గంగారెడ్డి అక్కడే మరణించాడు. కానీ, గైండ్ల గంగారెడ్డి కొన ఊపిరితో ఉండగా, కుటుంబీకులు హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి బతికించారు. నక్సలైట్ల భయంతో అతను పదిహేనేళ్లపాటు అజ్ఞాతంలో గడిపాడు. కానీ, అమాయకుడైన పెంటాల గంగారెడ్డి మరణంతో అతని భార్య, పిల్లలు అనాథలయ్యారు. వాస్తవానికి, ఈ ఇద్దరికీ ఎన్కౌంటర్ తో ఎలాంటి సంబంధం లేదు. నక్సలైట్లు ఈ తప్పును ఆలస్యంగా అంతర్గతంగా అంగీకరించారు" మల్లేష్ బాధతో చెప్పాడు.



నక్సలైట్ స్వామి కుటుంబ సభ్యులతో యాటకర్ల మల్లేష్..

"నక్సలైట్ల తొందరపాటు వల్ల ఇద్దరు అమాయకులు శిక్ష అనుభవించారు" మానస బాధను వ్యక్తం చేసింది.

"సార్, ఆ ఇంట్లో నక్సలైట్లు ఉన్న సమాచారం పోలీసులకు ఎలా తెలిసింది?" శ్యామ్ ఆసక్తిగా అడిగాడు.

"కలిగోట్ గ్రామానికి చెందిన ఓ మాజీ నక్సలైట్, ఒక ప్రజాప్రతినిధి (ఎమ్మెల్యే)కి సమాచారం ఇచ్చాడు. ఆ ప్రజాప్రతినిధి, నక్సలైట్ల హిట్‌లిస్ట్‌లో ఉన్న కోపంతో, పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాడు. అలా ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని నక్సలైట్లు నమ్మారు" మల్లేష్ వివరించాడు.

"అసలు నక్సలైట్లను కాల్చి చంపే అధికారం పోలీసులకు ఉందా?" నాగరాజ్ ఆశ్చర్యంగా అడిగాడు.

"నాగరాజ్, ఈ ప్రశ్న ఇరవై ఏళ్ల క్రితం అడిగి ఉంటే, నిన్ను పోలీసులు పట్టుకుని, నక్సలైట్ సమాచారం ఇవ్వమని చిత్రహింసలు పెట్టి, ఎన్‌కౌంటర్ చేసేవారు. పేరుకు ప్రజాస్వామ్యం, నిజానికి ఇది పోలీసు స్వామ్యం. అధికార పార్టీకి వంగి సలాం చేసే చట్టాలు ఉన్నంత కాలం, ఇదే పరిస్థితి" మల్లేష్ వ్యంగ్యంగా చెప్పాడు.

"అయితే, నక్సలైట్లను కాల్చి చంపే అధికారం పోలీసులకు ఉందా, లేదా?" మానస నిశ్చయంగా అడిగింది.

"అప్పట్లో, పట్టపగలు నక్సలైట్ల పేరుతో ఎవరినైనా పట్టుకుని, అడిగే వారు లేరు. యువకులను అడవులకు తీసుకెళ్లి కాల్చి, ఎన్‌కౌంటర్ జరిగిందని పత్రికల్లో వార్తలు రాయించేవారు. ఎన్‌కౌంటర్‌లలో అమాయకులను హత్య చేసి, 'నక్సలైట్లు మృతి' అని ప్రకటనలు ఇచ్చేవారు. ఎన్‌కౌంటర్ చేసిన పోలీసు అధికారులకు ఉన్నత పదోన్నతులు ఇచ్చేది ప్రభుత్వం. నిజానికి, పోలీసులకు స్వయంగా కాల్చి చంపే అధికారం లేదు. కానీ, 'ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పుల్లో నక్సలైట్లు మరణించారు' అని చెప్పేవారు. తెల్లారి, అదే వార్తను విలేకరులు రాస్తే, పత్రికలు ప్రచురించేవి. 'ఎదురు కాల్పుల్లో నక్సలైట్లే మరణించారు, పోలీసులకు ఏమీ కాలేదా?' అని ప్రశ్నించే విలేకరులు లేరు. ఒకవేళ, పోలీసులు కాల్చి చంపారని రాసిన విలేకరులను, నక్సలైట్లతో సంబంధాలున్నాయని పట్టుకుని, కాల్చి, 'గుర్తు తెలియని నక్సలైట్ మృతి' అని వార్త రాయించేవారు. హైదరాబాద్‌లో 'ఉదయం' పత్రిక విలేకరి రసూల్, అతని స్నేహితుడు విజయప్రసాదరావును అలాగే కాల్చి, 'గుర్తు తెలియని నక్సలైట్లు మృతి' అని వార్త రాయించారు" మల్లేష్ గంభీరంగా చెప్పాడు

"పట్టపగలు యువకులను కాల్చి చంపుతుంటే, అడిగే వారే లేరా?" నాగరాజ్ ఆశ్చర్యంగా అడిగాడు.

"పౌరహక్కుల సంఘం నాయకుడు బాలగోపాల్ ఆధ్వర్యంలో నిజానిర్ధారణ కమిటీ విచారణ చేసి, 'పట్టుకుని కాల్చారు' అని నివేదిక ఇచ్చినా, పట్టించుకునే నాథుడు లేడు. నమ్మలేని నిజం చెప్పనా? ఎన్‌కౌంటర్‌లో ఎంతమందిని కాల్చి చంపితే, ఆ పోలీసు అధికారికి ఉన్నత పదోన్నతి ఇచ్చి, ప్రభుత్వం ప్రోత్సహించింది. అందుకే, నక్సలైట్లు కొందరు పోలీసు అధికారులను హిట్‌లిస్ట్‌లో పెట్టి, దాడులు చేసేవారు. ఐపీఎస్ ఆఫీసర్ వాసును ఎల్‌బీ స్టేడియంలో నక్సలైట్లు కాల్చి చంపారు. ఈ హింసాత్మక సంఘటనల్లో, చనిపోయేది నక్సలైట్ కావచ్చు, పోలీసు కావచ్చు, కానీ బలైపోయేది పేదలే" మల్లేష్ బాధతో చెప్పాడు.

"ఇది ఒక బీర్‌పూర్ పరిస్థితి కాదు. నక్సలైట్ల ప్రభావం ఉన్న ప్రతి పల్లెలో ఇలాంటి పరిస్థితే. కొందరు పోలీసు అధికారులు కావాలని నక్సలైట్ ప్రభావం ఉన్న ప్రాంతాలకు పోస్టింగ్ వేయించుకుని, చాలా డబ్బు సంపాదించారు" పెద్దన్న ఆవేశంగా అన్నాడు.

"ఎలా డబ్బు సంపాదించేవారు, సార్?" అంజలి ఆసక్తిగా అడిగింది

"ఊళ్లో ఉన్న యువకుల పేర్లను తెలుసుకుని, రాత్రిపూట ఇళ్లపై దాడులు చేసేవారు. నక్సలైట్లతో సంబంధాలున్నాయని పట్టుకుని, లాకప్‌లో వేసి హింసించేవారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పోలీసులు పట్టుకుంటే, గుండె విలవిలలాడేది. ఏడుస్తూ, ఏదో ఒక రాజకీయ నాయకుడిని పట్టుకుని, పది-పదిహే ను వేల లంచం ఇచ్చి, పట్టుకున్న యువకులను విడిపించేవారు. మధ్యవర్తిగా వ్యవహరించిన నాయకుడు, అమీన్‌తో లంచాలను పంచుకునేవారు. కష్టపడి సంపాదించిన డబ్బును లంచాలుగా ఇచ్చే తల్లిదండ్రుల బాధను ఎవరూ ఆలోచించలేదు" మల్లేష్ వివరించాడు.



కే. బాలగోపాల్

"మేము హైదరాబాద్ నగరంలో పుట్టి పెరిగాం. మాకు ఇవేమీ తెలియవు. ఇప్పుడైతే వాట్సాప్, ఫేస్‌బుక్, ఇంటర్నెట్ ఇవే మాకు లోకం. కానీ, ఈ గ్రామంలో పిల్లలు మట్టిలో గోలీలు ఆడుకుంటూ, నీళ్లతో ఆ నందిస్తూ, సైకిల్ తొక్కుతూ ఎంత సంతోషంగా ఉన్నారో!"శ్యామ్ విచారంగా అన్నాడు.

"అవును, శ్యామ్. పట్నం ప్రియురాలి లాంటిది, పల్లె తల్లిలాంటిది. ఈ పల్లెలో పొల్యూషన్ లేని వాతావరణం, ఎత్తైన చెట్లు, పచ్చని పొలాలుఇవన్నీ హైదరాబాద్‌లో దొరకవు. అప్పుడప్పుడు ఇలాంటి కథనాల కోసం వస్తే, ఈ హా యిని అనుభవించవచ్చు" మల్లేష్ చిరు నవ్వుతో చెప్పాడు.

బృందం గుడిసె నుంచి బయటకు వచ్చి, గ్రామంలో నడుస్తోంది. అక స్మాత్తుగా, దూరంగా తెల్లని ఎత్తైన స్థూపం కనిపిస్తుంది.

"అదేంటి, సార్? ఆ తెల్ల స్థూపం?" అంజలి ఆశ్చర్యంగా అడిగింది

"నక్సలైట్ల ప్రభావం ఉన్న ప్రతి గ్రామంలో అమరవీరుల స్థూపాలు ఉంటాయి. సాధారణంగా అవి ఎరుపు రంగులో, సుత్తి-కొడవలి గుర్తుతో, లాల్ జెండాతో ఉంటాయి. కానీ, ఈ ఊరిలో తెల్ల స్థూపం... ఇది ఏదో రహస్యాన్ని దాచి ఉంది" మల్లేష్ ఆలోచిస్తూ చెప్పాడు.

"సార్, అడవిలో ఏదో జరుగుతోంది. పోలీసు కూంబింగ్ ఆపరేషన్‌లు ఇప్పుడు లేవు. కానీ, బాంబులు పెట్టి బండరాళ్లను పగలగొట్టే శబ్దం కావచ్చు. ఎందుకంటే, ఇప్పుడు నక్సలైట్ల ఉనికి లేకుండా పోయింది" పెద్దన్న ఆత్రుతగా అన్నాడు.

"ఈ తెల్ల స్థూపం వెనుక రహస్యం తెలుసుకోవాలి" మల్లేష్ నిశ్చయంగా చెప్పాడు. విలేకరుల బృందం హడావిడిగా తెల్ల స్థూపం రహస్యం కోసం ఆ దిశగా అడుగులు వేస్తోంది....

**- ఎపిసోడ్ 7 లో కలుద్దాం**



ఐపీఎస్ వ్యాస్







## మన దిశా నిర్దేశం

జీవితంలో మనం
ఒకరి కోసం ఆలోచిస్తున్నపుడు
కలిగే బాదకంటే
వాళ్ళు మనగురించి కనీసం
ఆలోచించడం లేదు అని
తెలిసినపుడు కలిగేబాదే ఎక్కువ
మన మీద మనకు ఎప్పుడు
అసహ్యం వస్తుందో తెలుసా?
మనకు విలువ ఇవ్వని వారి కోసం
మన మనసులో ఎక్కువ స్థానం
ఇచ్చినపుడు..!!

సేకరణ: ప్రభాకర్ ఆడెపు

# డాక్టర్ కర్రి రామారెడ్డి జీవితం

## ఆయన వయసు 72 ఏళ్లు.. సాధించిన డిగ్రీలు 61

(రమణ కొంటికర్ల)

రాజమండ్రి నగరంలో, 72 ఏళ్ల వయసులో కర్రి రామారెడ్డి అనే సైకియాట్రిస్ట్ విద్యాతృష్ణతో యువతకు స్ఫూర్తిగా నిలిచారు. రిటైర్మెంట్ వయసులో ఇంట్లో కూర్చోవాల్సిన సమయంలో, ఆయన 61 డిగ్రీలు, మూడు పీహెచ్‌డీలు, మరియు ఐఐటీల నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) ద్వారా 11 సర్టిఫికెట్ కోర్సులు పూర్తి చేశారు. అందులో ఎనిమిది కోర్సుల్లో ఎలైట్ ప్లస్ సిల్వర్ లేదా గోల్డ్ గ్రేడ్స్‌తో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విజయాలు వయసు అభ్యాసానికి అడ్డంకి కాదని నిరూపించాయి.

1954లో తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తిలో జన్మించిన రామారెడ్డి, జిల్లా పరిషత్ స్కూల్‌లో ప్రాథమిక విద్య, కాకినాడలో పీయూసీ, రంగరాయ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్, మరియు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్‌లో సైకియాట్రీలో ఎండీ పూర్తి చేశారు. ఆయనకు రాష్ట్రపతి అవార్డు, బీసీ రాయ్ అవార్డు వంటి ప్రతిష్ఠాత్మక గుర్తింపులు లభించాయి. ఐదు ఎల్ఎల్ఎం డిగ్రీలతో పాటు, విశాఖపట్నం, పూణే, భారతీయార్ యూనివర్సిటీల నుంచి మూడు డాక్టరేట్‌లు సాధించారు.

రామారెడ్డి బాల్యంలో తల్లిదండ్రులు కర్రి పెదకాపు మంగాయమ్మ, వెంకట్ రెడ్డి ప్రభావంతో లైబ్రరీల్లో గడిపిన సమయం ఆయన విద్యాతృష్ణకు మూలం. "జీవితమే ఒక తరగతి గది" అని నమ్మే రామారెడ్డి, రోజూ ఐదు గంటలు చదువుకు కేటాయిస్తారు. డిజిటల్ యుగంలో లైబ్రరీలు కనుమరుగైనా, ఆయన చదువు పట్ల ఉత్సాహం తగ్గలేదు.

సమాజంలో "వయసైపోయింది, ఇక చదువు ఎందుకు?" అనే స్టీరియోటైప్‌లను బద్దలు కొట్టిన రామారెడ్డి, యువతకు మార్గదర్శిగా నిలిచారు. ఆయన మాటల్లో, "ఉత్సాహం, ఆసక్తి ఉంటే వయసు అడ్డు కాదు. నేర్చుకోవడానికి చివరి శ్వాస వరకూ అవకాశం ఉంది."

నీతి: వయసు కేవలం సంఖ్య మాత్రమే. ఉత్సాహం, జ్ఞాన తృష్ణ ఉంటే ఏ అడ్డంకీ మనిషిని ఆపలేదు. నిత్యవిద్యార్థిగా జీవించడమే నిజమైన సాఫల్యం.

- బాతాఖానీ సౌజన్యంతో..

